

రేఖా, మురళీ ఆర్ట్స్
1966
పద్మనాభం
పొట్టి ప్లీడరు

పద్మనాభం సమర్పించు

రేఖా & మురళి ఆర్ట్స్

"శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న"

దర్శకత్వం:

కె. హేమాంబరధరరావు

నిర్మాత:

బి. పురుషోత్తం

సంగీతం:

యస్. పి. కోదండపాణి

వాణి రిలీజ్

తారాగణం:

పద్మనాభం	గీతాంజలి
శోభన్‌బాబు	వాణిశ్రీ
రమణారెడ్డి	ప్రమీల
ముక్కామల	నిర్మల
రావి కొండలరావు	అన్నపూర్ణ
రామచంద్రరావు	భానుమతి (జూ)
బాలక్రిష్ణ	శాంత (డాన్సర్)
పేకేటి	

వేణుమాధవ్, వెంకన్నబాబు, మల్లాది, సీతారాం,
మాష్టర్ మురళి, మాష్టర్ జి. విశ్వేశ్వరరావు

అతిధి నటులు:

పద్మశ్రీ వి. నాగయ్య పెరుమాళ్ళు
రామానాయుడు (సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత

నేపధ్యం: ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, జయదేవ్
పిఠాపురం, మాధవపెద్ది — పి. సుశీల
యస్. జానకి, సుమిత్ర, ఎల్. ఆర్. ఈశ్వ

"పొట్టి ప్లీడరు"

—:—

కథా సంగ్రహము

మా ధనరాజు మామయ్య కూతురు శాంతంటే నాకు ప్రాణం. చిన్నప్పుడు కలిసి ఆడుకునేవాళ్ళం. పెద్దయ్యాక మాకు పెళ్లి చెయ్యాలని మా వాళ్లుకూడా ముచ్చట పడేవాళ్ళట. మా నాన్నగారు పెద్ద ప్లీడరుగా పేరు తెచ్చుకున్నా, ఆస్తేమీ సంపాదించలేకపోయాడు. ఉన్న పేరు చెడగొట్టుకున్నా మా ధనరాజు మామయ్య పట్నంవెళ్ళి లక్షలు సంపాదించాడు. మా అమ్మమాత్రం పల్లెటూరిలోనే వుండి అష్టకష్టాలూ పడి నాకు ప్లీడరీ చెప్పించింది. పరీక్ష లయిపోయాయి. హాయిగా ఇంటి కొచ్చాను. మరి కొన్నాళ్ళకే నా రిజల్ట్సు కూడా వచ్చాయి. నేను ఎల్. ఎల్. బి. ఫస్టు క్లాసులో పాసై నాను. మా అమ్మ ఆనందం పట్టలేకపోయింది. ఆ సంతో

షంతోనే కన్ను మూసింది. చదువుకోసం చేసిన అప్పు తీర్చడానికి ఇల్లూ, పొలమూ అమ్మేసి, నా శాంతను కలుసుకోడానికి పట్నం బయల్దేరాను. డబ్బులేని వాణ్ణనీ, అమాయకుణ్ణనీ, ఆ ధనరాజు మామయ్య నన్ను చిన్న చూపు చూసినా, మా శాంత నన్ను ఎంతో ఆప్యాయంతో ఆదరించింది. అందుకే అన్ని కష్టాలూ మర్చిపోయి అక్కడ హాయిగా గడిపేవాణ్ణి. పైగా నా కక్కడ రామారావనీ ఒక మంచి మిత్రుడు కూడా దొరికాడు. మా మామయ్య ఇంట్లోనే అద్దెకుంటున్నాడు. బి. ఏ. కూడా చదువుతున్నాడు. నాతో మనసిచ్చి మాట్లాడే వాడు. అందుకనే శాంతపేరు చెప్పకుండా అతనిదగ్గర ప్రేమపాఠాలు కూడా నేర్చుకున్నాను. ఆ పాఠాలు అలాగే పట్టుకెళ్ళి శాంతమీద ప్రయోగించాను. ఆశ కనిపించింది. ఆనందంతో మామయ్యని కాకా పట్టాను. కాని, మామయ్య ఉద్దండుడు. 'ప్లీడరీచేసి డబ్బు సంపాదించూ, ఆ తరువాత చూద్దాం' అన్నాడు. లాట్రీ వాడొస్తే ఎందుకైనా మంచిదని లాట్రీ కట్టాం. ఆ

డబ్బు వచ్చినట్టూ, శాంతకీ, నాకూ పెళ్లయిపోయినట్లూ కలలుగంటూ గంతులేశాను. గదిలో సామానంతా గల్లంతైంది. ఏడుపూ, కోపం పట్టలేక మామయ్య నన్ను వీధిలోకి గెంటేశాడు. ఏమైనాసరే, డబ్బూ, పేరూ సంపాదించుకున్న తర్వాతే మళ్ళీ గడప తొక్కుతానని పట్టుదలతో బయల్దేరాను. వెళ్ళి వెళ్ళి ఒక పెద్ద ప్లీడరుగారి కారుకింద పడ్డాను.

ఆయన పేరు అబద్ధాల్రావు. నిజానికి, చచ్చినా ఆయన నోటమ్మట నిజాల్రావు. నాదే రాంగ్ సైడని దెబ్బలాట మొదలెట్టాడు నాకు ఒళ్లుమండి 'లా' అంతా చదివేశాను. దాంతో ఆయన హడలిపోయి తన కూతురు విజ్జీ సాయంతో ఆ కార్లోనే నన్ను ఇంటికి తీసుకు పోయాడు పాపం, ఆ విజ్జీయే, నన్నభిమానించి. ఆయన దగ్గర నన్ను అప్రెంటిస్‌గా చేర్పించింది. జీవితంలో కాస్త స్థిరపడ్డానని సంతోషం కలిగింది. కానీ, అబద్ధా ల్రావుగారు కోర్టులో చెప్పే అబద్ధాలు వింటూంటే ఒళ్లు

మండిపోయేది. ఉండబట్టలేక ఒకనాడు జడ్జీగారితో నిజం చెప్పేశాను. దాంతో జడ్జీగారు ఆయనకు చివాట్లు వేశారు. ఆ తరువాత అబద్ధాలరావుగారు నన్ను చివాట్లు వేశారు. పైపెచ్చు వెంటనే అవతలకి పొమ్మన్నారు. నిజం చెప్పటమే పొరపాటైంది, నా బ్రతుక్కి. నిరాశతో నిస్పృహతో ఇంటికొచ్చి పడుకున్నాను. కాని తెల్లవారే సరికి నా అదృష్టం మలుపు తిరిగింది. అపుడు కట్టిన లాట్రీలో నాకు రెండు లక్ష లొచ్చినై. దాంతోపాటు, అటు దనరాజు మామయ్యా, ఇటు అబద్ధాలరావుగారూ వచ్చారు పోటీలు పడ్డారు. మా మామయ్య శాంతని నాకిచ్చి పెళ్ళిచేస్తానని చెప్పడంతోటే నాజన్మ ధన్యమైం దనుకున్నాను. ఎంతో ఆనందంతో మామయ్యతో వెళ్లాను. కాని అక్కడ శాంత ఆ రామారావుగార్ని ప్రేమిస్తోందని తెలుసుకోడంతోటే నా జీవితమే నీరు కారిపోయింది. కాని శాంతకన్నా, శాంత సౌఖ్యమే నాకు ముఖ్యం. అందుకనే మామయ్యను ఎదిరించి, నా ఆస్తంతా ఇచ్చి, శాంతకూ, రామారావుగారికి పెళ్ళి చేయించాను.

వాళ్ళను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను. కాని విధి మమ్మల్నందర్నీ వెక్కిరించింది. అన్నెమూ, పున్నెమూ ఎరుగని రామారావుమీద దారుణమైన హత్యా నేరం పడింది. బలమైన సాక్ష్యాలూ, అతనే హంతకుడని ఋజువు చేశాయి. ఇన్నాళ్లూ, నేను చదివిన చదువంతా ధారపోసి శాంత మాంగల్యం నిలబెట్టడంకోసం విశ్వ ప్రయత్నం చేశాను. కాని రామారావే నేరస్థుడని స్థిరపడి పోయింది. అతనికి మరణశిక్ష విధించారు. నేనేం చెయ్యను? అతణ్ణి ఎలా తప్పించను? ఆరిపోతున్న శాంత జీవనజ్యోతిని ఎలా కాపాడను . ...?

రమ్యమైన మిగతా కథను వెండితెరమీద చూడండి!

★

★ పాటలు ★

పాట నెం. 1

రచన : కొసరాజు　　　　పాడినవారు : ఘంటసాల

ప్రసాద్ : చీకటి విచ్చునులే - వెన్నెల వచ్చునులే
ఎపుడో ఒకసారీ - ఏదో ఒకదారీ
దొరుకును లే బాటసారీ　　　॥చీకటి॥
అయినవాళ్ళు లేరనీ దిగులు చెందకోయ్
ఉన్నవాళ్ళె నావాళ్ళని అనుకోవలెనోయ్
స్వేచ్ఛగా దిక్కులేని పక్షులు విహరించవా
హాయిగా నోరులేని పశువులు జీవించవా
భయమెందుకు ? పద ముందుకు —
ఓయి బాటసారీ !　　　॥చీకటి॥
ఆశతోటి లోకమంత బ్రతుకుతుందిరా
అందులోనే కథఅంతా తిరుగుతుందిరా
కష్టానికి సౌఖ్యానికి లంకె వుందిరా

ఈ కాలచక్రము నాపగ ఎవరి తరమురా ?
భయమెందుకు ? పద ముందుకు —
ఓయి బాటసారీ ! ॥చీకటి॥

పాట నెం. 2

రచన: దాశరథి పాడినవారు: పి. బి. శ్రీనివాస్,
పి. సుశీల

శాంత : ఊగెను మనసూ — పొంగెను వయసూ
ఎందుకనో - అది ఏమో ఏమో ...
అంతులేని ఆశ ఏదో గంతులేసిందీ
అంతలోనే వింతసిగ్గూ అడ్డువచ్చిందీ—
రాముూ : సిగ్గు విరిసిందిలే - బుగ్గ ఎరుపెక్కెలే
తడికురులంటు ముత్యాలు రాలాయిలే—
శాంత : మనసే దోచీ మాయంచేసే
మాటలు తెలసెనులే - చాలు
రమ్మంటు పిలిచావూ గమ్మత్తు చేశావు
ఇద్దరు : ఈ నీటి అలలందు చిరుగాలి
తెరలందు నిజమాయె కలలూ— ॥ఊగెను॥

రాము : పైట సడలించకే - జడ విదిలించకే
నా మనసంత కైపెక్కిస్తూ లేనులే—

శాంత : నిన్నే చూసిన ఆనందంలో నన్నే
మరచానూ, అబ్బ - తెరలన్ని
తొలగించి నీదాననైనానూ ...

ఇద్దరు : విడరాని బంధాల - మధురాను రాగాల
తేలాలి మనమూ ...

పాట నెం. 3

రచన : ఆరుద్ర పాడినవారు : పిఠాపురం, జానకి, మాధవపెద్ది

జోకర్ : అందమన్నది నీలో చూడాలి—
ఆశలన్నీ నీతో తీరాలి
వడకసొంపు - ఒడలు ఒంపు
కనులకింపు చెయ్యాలి.
అల్లిబిల్లీ జోకరూ - ఆటీన్ రాణీ నౌఖరు
కరుణచూడూ బరాబరూ
చూడవా బ్రతుకాఖరూ ... ...

జాకీ : ఓరి దుర్మతి తప్పదియ్యా
కారుకూతలు కూతువా ?
రూకచేయని కాకిపిల్లవు
జాకి పుత్రిక భర్తవా ?
సంచులున్నా సాటివానికి
చంచలాక్షిని ఇత్తురా ?
అంచితముగా ధనము తేరా
అప్పుడే నిను మెత్తురా ... ...
జోకర్ : పిచ్చి జాకీ! బంధుత్వమొక బాకీ -
విను నా టాకీ ...
డబ్బేమి శాశ్వతమో మామా!
తబ్బిబ్బుపడకోయ్ శ్రీ మామా!
పోయేటిరోజునా నీతోటి రాదులే
పుణ్యాలు చెయ్యవోయ్ పాపాత్ముడా
నా కాళ్ళు కడగవోయ్ ఓ మామా
నీ కన్యనీయవోయ్ మేనమామా ...
జాకి : ఓరీ జోకరా! నాకే ఇత్తువా టోకరా ?

క్వీన్ : జనకా! జనకా!

జాకీ : అదంతా ఆనక! ఉండా వెనక!

నువ్వు ఫో! నువ్వు రా!

జోకర్ : మామా, జాకీ!

నిటలాక్షుం డివు డెత్తివచ్చినను రానీ,

తిట్టనీ, కొట్టనీ,

అటుసూర్యుం డిటు దుంపదెంపి పడనీ,

అటుంబులే ప్రేలనీ

విటుమిన్నమ్మును కూడబెట్టెదను లే—

వెయ్యేళ్ళు కానిమ్ము, నే నటులే

సేయనినాడు

పాడు భువిలో నా పేరు శ్రీ జోకరే ...

కింగ్ : నువ్వే నా నవ్వుల పువ్వుల రాణీ

క్వీన్ : నువ్వే నా జిలిబిలి వలపుల రాజా

కింగ్ : కోరిక తీరే కులుకులు దొరికె—

ఊహలు వూయలలూగే—

క్వీన్ : దగ్గరకొస్తే బుగ్గమీద సిగ్గులు ముగ్గులువేసే—

కింగ్ : నీ చేయి తాకిన చాలు, నీ

గాలి సోకినచాలు—

నిదురించు మోహాలేవో చెలరేగెను—

క్వీన్ : నీ రూపుకంటే చాలు, నీ మాటవింటే చాలు

నాలోని అందాలన్నీ పులకించును ...

కింగ్ : గుండెలలోనా గుసగుసలాడే

ఆశలు హాస్యాలాడే—

క్వీన్ : పండిన ప్రేమా పకపక నవ్వే

పరువము పండుగజేసే ... ॥నువ్వే॥

పాట నెం. 4

రచన: వీటూరి పాడినవారు: జయదేవ్, సుమిత్ర

రామా : ఝల్లుమనీ నను సోకెను గాలీ

గుండెలలో వింతచలీ

చెంతకు నీవే రావాలీ ...

శాంత : రివ్వుమనీ ఒక తీయనిబాధా

కన్నులలో కనలేదా ?

చెంతకు నీవే రా రా దా ... ॥ఝల్లు॥

రామా : కోర్కెలు నీకోసం తొందరచేసే
శాంత : పువ్వులు మనకోసం పందిరివేసే
రామా . మనసే పాడింది మైకములో - నీ
అందాలె చూడాలి ఈ నీడలో
శాంత : అణువణువు కలియాలి ఈనాడె నీలో ॥ఝల్లు॥
రామా : ఊయలలూగాలి ఊహాలపైనా
శాంత : ఒదిగిపోవాలి నీ ఒడిలోనా—
రామా : నేడే నవ్వాలి యవ్వనమూ - ఈ
అనుభవమే నిలవాలి కలకాలమూ—
శాంత : మన బ్రతుకె కావాలి ఆనందమూ... ॥ఝల్లు॥

పాట నెం. 5

రచన : అప్పలాచార్య   పాడినవారు : ఎల్. ఆర్.
ఈశ్వరి & పద్మనాభం

విజ్జి : పో, పో, పో, పో, పొట్టిప్లీడరుగారూ
లొలో జాలీ ఏలా చూడరు|మీరూ ...
భామ కేసూ ప్రేమ కేసూ, తాజా మోజే ఫీజూ

వాయిదాకూ హాజరౌతా, జడ్జిమెంటు
ఏరోజు ?

ప్రసాద్ . వచ్చింది థాట్, వేరిజ్ మై కోట్ ॥పో పో॥

విజ్జి : హార్టుకు నేనూ, కోర్టుకు నువ్వూ
అంకితమైతే ఎట్లాగా ?

కాఫీలోనీ చక్కెరలాగా తియ్యగ
ఉందాం యిల్లాగా ...

ఒట్టుబెట్టి, పట్టుపట్టి లాలో రూలేమున్నా
లాగిపట్టి, బల్లగుద్ది, లెక్చరు దంచేస్తారూ ...

ప్రసాద్ : ఐ అబ్ జెక్ట్, వాటీజ్ దిస్,
న్యూసెన్స్ - గెటౌట్ ...

విజ్జి : కోతికన్నా కొంగకన్నా ఎంతో
చక్కనివారూ —

ప్రేమఅన్నా భామఅన్నా.
అయ్యోరామా ... కంగారూ ... ॥పో పో॥
కొంపదీసి బ్రహ్మచారై దేశంపడ్తాడేమో
ఆంజనేయుడి తమ్ముడ్నంటూ
హరికథ చెబుతాడేమో ?

ఆశలెన్నో పెంచుకున్నా
ఎంతో కాలం ఉన్నా
ఇంక నేనూ ఆగలేను
సారీ నీవేమన్నా ... ॥పో పో॥

పాట నెం. 6

రచన : శ్రీ శ్రీ పాడినవారు : పి. సుశీల

లాలి జో - లాలి జో - లాలీ లాలీ -
నీ కెందుకో - నీ కెందుకో
మురిపాలు కురిపించు చిరునవ్వులూ
చిరునవ్వులు సిరిమల్లెలూ
వెతలందు విలపించు మన కెందుకూ ?
కనరాని నీ తండ్రి కనిపించునా
ఎప్పుడైనా నా స్వామి నను చేరునా ? ॥లాలి జో॥
నీ కళ్ళలో ఏమున్నదో
మమకార మొలికించు మధువున్నదో

ఏమున్నదో ఏమున్నదో
ఇకమీద మనకేది రానున్నదో
పరమాత్మ మనపాలి శరణాగతి
కీడైన మేలైన అతడే గతి ॥లాలి జో॥

పాట నెం. 7

రచన : రాజశ్రీ పాడినవారు : జానకి & పార్టీ

విజ్జి : ఇదిగో ఇదిగో తమాషా! బ్రతుకంతా సరదాగా
ఆడీ పాడీ హమేషా ఉండాలీ జాలీగా
అందం వుందీ ఈ గానా అది చూసే కంటికిలే
ఆనందం వుందీ భలేగా అది పొందేవారికిలే
కోరస్ : జానంటే పువ్వులాగా నవ్వుకోనా -
తేనె చిందేనా
సైంఅంటే ఆశతీరా మోజుమీరా చిందులాడేనా
విజ్జి : ఆకాశంలో విరిసే మెరిసే చక్కదనాల తారనుగా
నా చూపులో చల్లదనాలూ వెన్నెలలోనే లేవుగా

చిలిపిదనంలో పడుచుదనంలో
రాగం పలికిస్తానూ నాలో పులకిస్తాను ॥ఔనంటే॥
కాలం కెరటం ఎవ్వరికోసం
ఆగవులే తృటికాలమూ
యవ్వనప్రాయం తియ్యని పరువం
నిలువవులే కలకాలమూ
ఈలోగానే ఈ లోకాన్నే
చిత్తగ నవ్విస్తాను-మత్తుగ కవ్విస్తానూ ॥ఔనంటే॥

— శు భం —

సాంకేతిక వర్గం

కథ, మాటలు : భమిడిపాటి రాధాకృష్ణ

పాటలు : శ్రీ శ్రీ, దాశరధి, ఆరుద్ర,
కొసరాజు, వీటూరి,
రాజశ్రీ, అప్పలాచార్య

ఛాయాగ్రహణం : యం. జి. సింగ్

కళ : బి. యన్. కృష్ణ

కూర్పు : యం. యస్ యన్. మూర్తి

నృత్యం : పసుమర్తి కృష్ణమూర్తి,
తంగప్ప, చిన్ని & సంపత్,
కె. యస్. రెడ్డి

స్టిల్స్ : డి. రాధాకృష్ణమూర్తి
(మాతా స్టూడియోస్)

అలంకరణ	:	భద్రయ్య, వీరరాజు, పి. వి. కృష్ణారావు, మాధవయ్య
దుస్తులు	:	గి. యస్. గాంధి
పబ్లిసిటి	:	రాజేంద్రకుమార్ (స్టూడియో రూప్‌కళా)
స్టూడియో	:	ప్రసాద్ స్టూడియోస్
ప్రొడక్షన్ ఆర్గనైజర్	:	జి. గి. రామచంద్రరావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	:	కె. ఆనంద్ మోహన్
అసిస్టెంట్ డైరెక్టర్	:	పి. లక్ష్మీనారాయణ
అసోసియేట్ డైరెక్టర్	:	కె. గోపాలకృష్ణ

★


దర్శకత్వం.
K.హేమాంబరధరరావు
నిర్మాత
B.పురుషోత్తం